FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

This Question Paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | Code No. **49/S/O/T**

Set **A**

TELUGU

(తెలుగు)

(205)

Day and Date of Examination _____

Signature of Invigilators 1. _____

2. _____

సూచనలు :

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నపత్రంలోని తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలి పుటపై ఉన్న పుటల సంఖ్యతో సరి పోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.
3. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు ప్రతి దానికి **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **49/S/O/T** సమాధాన పత్రం మీద రాయాలి.

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

TELUGU

(తెలుగు)

(205)

సమయం : **3** గంటలు] [గరిష్ట మార్కులు : **100**

గమనిక :

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచించబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు రాయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు. వీటి సమాధానాలు మీ జవాబు పత్రంలో రాయాలి. **10x1=10**

1. రాత భాషకు సమకూర్చేది ఏది ?

   (A) క్రమత (B) బలం

   (C) అలంకారం (D) స్థిరత్వం

2. "ఏసుల వన్నె వేరు పాలేక వర్ణమౌ" - అన్న కవి ఎవరు ?

   (A) గురజాడ (B) బద్దెన

   (C) వేమన (D) దాశరథి

3. రచయిత్రి తిమ్మక్క ఇంటి పేరేమి ?

   (A) తాళపాక (B) తోటిపాక

   (C) తాళ్లపాక (D) తాటిపాక

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

4. సీతా స్వయంవరం ఏ కాండ లోనిది ?

(A) బాల (B) అయోధ్య

(C) కిష్కింధ (D) అరణ్య

5. ఆపాత మధురమైనది ఏది ?

(A) సాహిత్యం (B) సంగీతం

(C) చిత్రలేఖనం (D) నృత్యం

6. ఆంధ్ర మహిళా సభ స్థాపకులు ఎవరు ?

(A) తిమ్మక్క (B) రామారావు

(C) సుభద్ర (D) దుర్గాబాయి

7. తుల్యభాగా జననం రచించిన కవి ఎవరు ?

(A) పోతన (B) శ్రీనాథుడు

(C) దాశరథి (D) నన్నయ

8. విజయనగర రాజులు తమ రాజ్యాన్ని ఎన్ని మండలాలుగా గుర్తించారు ?

(A) 200 (B) 100

(C) 150 (D) 250

9. దారువు అనే పదానికి అర్థం ఏది ?

(A) కర్ర (B) సారాయి

(C) లోహం (D) మట్టి

10. కృష్ణుడు తండ్రిని కొనమన్న పుస్తకం ఏది ?

(A) తెలుగు (B) భూగోళశాస్త్రం

(C) ఇంగ్లీష్ (D) చరిత్ర

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

11. తుల్యభాగా జనన వృత్తాంతం తెల్పండి. 5

లేదా

ఎన్నికల సంస్కరణల గురించి వ్రాయండి.

12. గిరిజనుల సంస్కృతి గురించి వ్రాయండి . 5

లేదా

గాంధీజీని గురించి జాషువా చెప్పింది వివరించండి.

13. దుర్గాబాయి సంఘ సేవను వివరించండి. 4

లేదా

పర్యావరణ పరిరక్షణ చర్యలు తెలపండి.

14. సమాచార రంగం గురించి తెలపండి. 4

లేదా

శిల్పకళ గురించి వ్రాయండి.

15. గరుత్మంతుని యుద్ధం గురించి వ్రాయండి. 4

లేదా

'నీవేమైనా చేయగలవు' పాఠంలో నీవు ఏమి గ్రహించావో వ్రాయండి.

16. క్రింది వాటిల్లో ఆరింటికి జవాబులు వ్రాయండి. 6x3=18

(అ) క్రీడల ప్రయోజనాలు

(ఆ) కొంగ మోసకారి తనం

(ఇ) శాస్త్ర దృష్టి

(ఈ) జాషువాకవి

(ఉ) మాతృభాషాభిమానం

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

(ఊ) రాత ప్రయోజనాలు

(ఎ) భిన్నత్వంలో ఏకత్వం

(ఏ) రాయబ్రోలు రచనలు

(ఐ) శ్రీరాముడు జానకిని పరిణయ మాడిన విధం

(ఒ) గాలి కాలుష్యం

17. క్రింది పద్యాల్లో **ఒకదానికి** ప్రతి పదార్థ తాత్పర్యాలు వ్రాయండి. 5

(A) విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి, విద్యగురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్యనెరుంగని వాడుమర్త్యుడే !

లేదా

(B) ఇనవంశోద్భవుడైన రాఘవుడు, భూమీ శాత్మజాల్, వేడ్కతో
డను వీక్షింప, మునీశ్వరుండలర, గోదండంబు చేనంది, చి
వ్వన మోపెట్టి గుణంబు పట్టి, పటుబాహోశక్తితోఁ దీసినం
దునియెం జాపము భూరిఘోషమున, వార్ధుల్ ప్రోయు చందంబునన్

18. చెన్నపట్టణంలో పార్వతీశం కొన్న వస్తువులేవి ? పార్వతీశం కొలంబో చేరిన విధం. 5

19. నిడద వోలు స్టేషన్‌లో పార్వతీశం అనుభవాలు. 4

లేదా

పార్వతీశం స్వగ్రామం గురించి రాయండి.

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

20. క్రింది వాటిల్లో **రెండింటికి** జవాబులు రాయండి. 2x3=6

(అ) టోపీ కొన్న పార్వతీశం నవ్వుల పాలవడం

(ఆ) మార్సెయిల్స్‌లో పార్వతీశం

(ఇ) భారత దేశం గురించి పార్వతీశం ఆలోచనలు

21. క్రింది వాటిల్లో **ఒకదానికి** 10 వాక్యాల్లో జవాబు రాయండి. 3

(అ) రైతుల కష్టాల గురించి జిల్లా అధికారికి అర్జి

(ఆ) విద్యలో రావలసిన మార్పులు

(ఇ) నిరుద్యోగం–స్వయం ఉపాధి

22. క్రింది పద్యానికి భావం రాయండి. 3

కష్ట పెట్ట బోకు కన్న తల్లి మనసు
నష్ట పెట్ట వద్దు నాన్న పనులు
తల్లి దండ్రులన్న దైవ సన్నిభులురా
లలిత సుగుణ జాల తెలుగు బాల

లేదా

క్రింది వచనం చదివి దాని క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

గ్రామదేవతలు జానపదుల ఆరాధ్య దేవతలు. గ్రామదేవతలలో స్త్రీ దేవతలకే అధిక ప్రాధాన్యం. గ్రామ దేవతల పేర్లు విలక్షణమైనవి. గ్రామదేవత ప్రతిరూపంగా ఒకరాయిని ఊరి మధ్యలో గాని ఊరి మొదట్లోగాని ఉంచుతారు. ఆ దేవత గ్రామాన్ని, గ్రామీణుల్ని రక్షిస్తుందని వాళ్ల నమ్మకం.

ప్రశ్నలు :

(1) జానపదులు ఎవరిని ఆరాధిస్తారు ?

(2) విలక్షణమైనవి ఏవి ?

(3) జానపదుల నమ్మకం ఏది ?

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

23. క్రింది జాతీయాల్లో **రెండింటికి** వాక్య ప్రయోగాలు చేసి, వాటి అర్థాలు రాయండి. 2x2=4

(A) (అ) కాకతాళీయం (ఆ) మొకరిల్లు

(ఇ) కట్టుబాటు (ఈ) స్వస్తిచెప్పు

లేదా

క్రింది వాటిల్లో **రెండింటిని** ఉదాహరణలతో వివరించండి.

(B) (అ) శ్వాసాలు (ఆ) సంధి

(ఇ) శత్రర్థకం (ఈ) విశేషణం

24. ఉపమ లేక యమకం అలంకారాన్ని వివరించండి. 2

25. సీసపద్యం లక్షణాలు తెల్పండి. 3

లేదా

'పద్యం బొక్కటి చెప్పి సార్థముగఁ దాత్పర్యంబు భాషింపువా' - దీనికి గణాలు గుర్తించి, ఏ పద్యపాదమో, దాని లక్షణాలు ఏవో వివరించండి.

26. క్రింది వాటిల్లో **రెండింటికి** విగ్రహావాక్యాలు సమాస నామాలు రాయండి. 2

(A) భారతదేశం (B) ముక్కంటి

(C) రాజాజ్ఞ (D) తెల్ల గుర్రం

27. క్రింది వాటిల్లో **రెండింటికి** సంధికార్యాలు వివరించండి. 2

(A) నట్టిల్లు (B) ఏమేమి

(C) దేవేంద్రుడు (D) అత్యధికం

లేదా

దుర్గాబాయి గొప్ప దేశభక్తురాలు, ఆమె సేవ చిరస్మరణీయం.

పై వాక్యాల్లోని భాషాభాగాలు గుర్తించండి.

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

28. క్రింది వాటిల్లోని **ఒకదానికి** వ్యుత్పత్తి, అర్థం రాయండి. 1

(A) బ్రాహ్మణులు (B) పార్వతి

(C) సుపర్ణుడు (D) పుత్రుడు

29. క్రింది పదాలకు ప్రకృతి వికృతులు రాయండి. 2

(A) పుష్పం (B) దవ్వు

(C) కన్ను (D) స్తంభం

30. క్రిందివాటిల్లో **రెండింటికి** నానార్థాలు రాయండి. 2

(A) కరం (B) పాలు

(C) హరి (D) గుణము

లేదా

క్రిందివాటిల్లో **రెండింటికి** పర్యాయ పదాలు రాయండి.

(A) విల్లు (B) పుష్పం

(C) కొండ (D) దానవులు

31. మీ పాఠ్యాంశాలు ఆధారంగా క్రింది ఖాళీలు పూరించండి. 3

(అ) తిమ్మక్క రచన _____ ద్విపద.

(ఆ) ప్రభుత్వాలు ఆటలకు _____ ఇస్తున్నాయి.

(ఇ) పూను స్వర్థను _____.

32. క్రింది పదాలను నిఘంటు క్రమంలో వ్రాసి, అర్థాలు రాయండి. 3

(అ) శ్వాస (ఆ) క్రీడ

(ఇ) విశ్వాసం (ఈ) పూదోట

(ఉ) ఆరంభం (ఊ) ఊరట

- o O o -

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com